# కుమ్మక్కు !

- కీచకుడిని కాపాడుతున్న అధికారులు !
- మహిళా లెక్చరర్‌పై లైంగిక వేధింపుల ఘటన
- బయటకు రాకుండా జాగ్రత్తలు
- ఫిర్యాదు వెనక్కి తీసుకునేలా ఒత్తిళ్లు
- అధ్యాపకుడికి అనుకూలంగా ఆఫీసర్లు
- గతంలోనూ మహిళా ఉద్యోగిపై లైంగిక వేధింపులు
- కామాంధుడికి మెమో జారీచేసిన అధికారులు

02


అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
గురువారం 28, నవంబర్ 2024 | సంపుటి :02 | సంచిక :251 | పేజీలు :05


# మండలంగా మల్లంపల్లి

## ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

ములుగు జిల్లాలో కొత్తగా ఓ మండలం ఆవిర్భవించింది. ములుగు మండలంలోని మల్లంపల్లి గ్రామం కేంద్రంగా కొత్త మండలాన్ని ఏర్పాటు చేయాలనే స్థానికుల కోరిక నెరవేరింది. మల్లంపల్లి కేంద్రంగా నూతన మండలాన్ని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ గురువారం ఉత్తర్వులు విడుదల చేశారు. కొత్తగా ఏర్పడిన ఈ మండలంతో ములుగు జిల్లాలో మండలాల సంఖ్య పదికి చేరింది.

–అక్షరదర్బార్, ములుగు

03

# ఆక్రమణకు అధికారులే సాక్ష్యం!

**వడ్డేపల్లి వద్ద బతుకమ్మ బండ కబ్జా**

- ప్రభుత్వ భూమి కబ్జా పర్వం ఆరంభంలో అభ్యంతరం
- తర్వాత ఆక్రమణదారుల పరం అవుతుండగా మౌనం
- స్థానికులను విస్మయపరిచిన అధికారుల నో, ఎస్ వ్యవహారం
- రూ.కోట్ల సర్కారు జాగా కబ్జాలో పెద్ద మొత్తంలో చేతులు మారిన డబ్బు?
- బతుకమ్మ బండ ఆక్రమణలో బడా బాబులు పాత్ర
- రెవెన్యూ శాఖలో చర్చనీయమైన 'అక్షరదర్బార్' కథనం

02



వడ్డేపల్లి వద్ద బతుకమ్మ బండగా పిలువబడిన ప్రభుత్వ భూమి ఎదురుగా ఉన్న శివాలయం

పదేళ్ల క్రితం ప్రభుత్వ భూమి అని రెవెన్యూ అధికారులు బోర్డు ఏర్పాటు చేసిన స్థలం ఇదే.

స్వప్రయోజనాలే లక్ష్యంగా భావిస్తున్న రెవెన్యూ శాఖలోని కొందరు అధికారులు తమ విధి నిర్వహణలో 'నవ్విపోదురుగాక నాకేమిటి' అనే రీతిలో వ్యవహరిస్తున్నారు. ప్రధానంగా ప్రభుత్వ భూముల ఆక్రమణకు మొదట అభ్యంతరం చెప్పి ఆ తర్వాత ఆమోదం తెలుపుతున్నారు. వరంగల్ మహా నగరంలో హనుమకొండ వడ్డేపల్లి వద్ద విలువైన ప్రభుత్వ భూమి ఆక్రమణ వెనుక ఇదే జరిగినట్లు తెలిసింది. స్థానికులు బతుకమ్మ బండగా పిలుచుకున్న ఈ భూమిలో తొలుత ఆక్రమణకు గురైన కొంత స్థలంలో అక్రమ కట్టడాలు మొదలవగా అడ్డుకొని ఇది ప్రభుత్వ భూమి అని ప్రకటించి స్వయంగా బోర్డు పాతించిన అధికారులే ఆ తర్వాత ఈ భూమి ఆక్రమణదారుల పరం అవుతుంటే ప్రేక్షక పాత్ర వహించినట్లు సమాచారం. ఈ భూమి కబ్జా పర్వంలో బడా బాబుల హస్తం ఉండటంవల్ల పెద్ద మొత్తంలో డబ్బు చేతులు మారినట్లు తెలిసింది. అయితే రూ.కోట్ల విలువైన ఈ సర్కారు జాగాలో కబ్జా పర్వం ఆరంభమైన సమయంలో నో చెప్పిన రెవెన్యూ శాఖలోని కొందరు అధికారులు అనంతరం ఎస్ అనేలా వ్యవహరించటం స్థానికులను ఆశ్చర్యపరిచింది.

– అక్షరదర్బార్, నిఘావిభాగం



# దొంతి వ్యూహమేంటి?

- పీసీసీ ఛీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్.. ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేతో ఎమ్మెల్యే మాధవరెడ్డి భేటీ..
- జిల్లాలో సీఎం రేవంత్ సభ, పర్యటనలకు వరుసగా డుమ్మా..
- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి సమావేశానికి గైర్హాజర్
- హాట్ టాపిక్‌గా మారుతున్న కాంగ్రెస్ సీనియర్ నేత తీరు
- ప్రతిపక్షాలకు అస్త్రంగా మారుతున్న ఎమ్మెల్యే వైఖరి

04

కాంగ్రెస్ సీనియర్ నేత, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వ్యూహం అంతుచిక్కడం లేదు. ఈనెల 19న హన్మకొండలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన ప్రజా విజయోత్సవ సభకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు పలువురు మంత్రులు, ఎంపీలతోపాటు ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అంతా హాజరయ్యారు. ఈ సభకు ఎమ్మెల్యే దొంతి డుమ్మాకొట్టడం రాష్ట్ర రాజకీయాల్లో సర్వత్రా చర్చనీయాంశమైంది. అంతేకాకుండా పలు పార్టీ కార్యక్రమాలకు హాజరుకాలేదు. అయితే తాజాగా హైదరాబాద్‌లో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసిన మాధవరెడ్డి నిన్న ఢిల్లీలో ఏఐసీసీ ఛీఫ్ మల్లిఖార్జున ఖర్గేతో భేటీకావడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జాతీయ అధ్యక్షులను వరుసగా కలుసుకోవడం యాదృచికమా..? లేక దీని వెనక మరేదైనా కారణం ఉన్నదా..? అన్న చర్చ పార్టీ వర్గాల్లో జోరందుకుంది.

– అక్షరదర్బార్, వరంగల్

సింగరేణిలో..

# ఎస్టేట్ వర్సెస్ సర్వే విభాగాలు

- అన్యాక్రాంతమైన రూ.కోట్ల విలువైన సింగరేణి భూమి
- అవినీతిమయమైన ఎస్టేట్ విభాగం
- ముక్కు సూటిగా వ్యవహరిస్తున్న సర్వే విభాగం
- సింగరేణి భూమి అన్యాక్రాంతంపై 'అక్షరదర్బార్' లో వరుస కథనాలు
- సర్వే నిర్వహిస్తున్న సింగరేణి ఎస్టేట్, సర్వే విభాగాలు

03

గురువారం
28.11.2024
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



# ఆక్రమణకు అధికారులే సాక్ష్యం!

## వడ్డేపల్లి వద్ద బతుకమ్మ బండ కబ్జా

- ప్రభుత్వ భూమి కబ్జా పర్వం ఆరంభంలో అభ్యంతరం
- తర్వాత ఆక్రమణదారుల పరం అవుతుండగా మౌనం
- స్థానికులను విస్మయపరిచిన అధికారుల నో, ఎస్ వ్యవహారం
- రూ.కోట్ల సర్కారు జాగా కబ్జాలో పెద్ద మొత్తంలో చేతులు మారిన డబ్బు?
- బతుకమ్మ బండ ఆక్రమణలో బడా బాబులు పాత్ర
- రెవెన్యూ శాఖలో చర్చనీయమైన 'అక్షరదర్బార్' కథనం



**అక్షరదర్బార్, నిఘావిభాగం :**

స్వప్రయోజనాలే లక్ష్యంగా భావిస్తున్న రెవెన్యూ శాఖలోని కొందరు అధికారులు తమ విధి నిర్వహణలో 'నవ్విపోదురుగాక నాకేమిటి' అనే రీతిలో వ్యవహరిస్తున్నారు. ప్రధానంగా ప్రభుత్వ భూముల ఆక్రమణకు మొదట అభ్యంతరం చెప్పి ఆ తర్వాత ఆమోదం తెలుపుతున్నారు. వరంగల్ మహా నగరంలో హనుమకొండ వడ్డేపల్లి వద్ద విలువైన ప్రభుత్వ భూమి ఆక్రమణ వెనుక ఇదే జరిగినట్లు తెలిసింది. స్థానికులు బతుకమ్మ బండగా పిలుచుకున్న ఈ భూమిలో తొలుత ఆక్రమణకు గురైన కొంత స్థలంలో అక్రమ కట్టడాలు మొదలవగా అడ్డుకొని ఇది ప్రభుత్వ భూమి అని ప్రకటించి స్వయంగా బోర్డు పాతించిన అధికారులే ఆ తర్వాత ఈ భూమి ఆక్రమణదారుల పరం అవుతుంటే ప్రేక్షక పాత్ర వహించినట్లు సమాచారం. ఈ భూమి కబ్జా పర్వంలో బడా బాబుల హస్తం ఉండటంవల్ల పెద్ద మొత్తంలో డబ్బు చేతులు మారినట్లు తెలిసింది. అయితే రూ.కోట్ల విలువైన ఈ సర్కారు జాగాలో కబ్జా పర్వం ఆరంభమైన సమయంలో నో చెప్పిన రెవెన్యూ శాఖలోని కొందరు అధికారులు అనంతరం ఎస్ అనేలా వ్యవహరించటం స్థానికులను ఆశ్చర్యపరిచింది.

### - ఆరంభంలో అభ్యంతరం

వడ్డేపల్లి వద్ద కాజీపేట– కేయూసీ వంద పీట్ల రోడ్డును ఆనుకొని ఉన్న రూ.కోట్ల విలువచేసే 33 గుంటల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కావడంపై బుధవారం 'అక్షరదర్బార్' లో 'మింగేశారు!' కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. వడ్డేపల్లి వద్ద స్థానికులు బతుకమ్మ బండగా పిలుచుకున్న ప్రభుత్వ భూమి ఆక్రమణదారుల పరం కావడంపై ప్రచూరితమైన ఈ కథనం రెవెన్యూ శాఖలో తీవ్ర చర్చనీయమైంది. ముఖ్యంగా వడ్డేపల్లి వద్ద వద్ద ఫీట్ల రోడ్లో శివాలయం ఎదురుగా ఉన్న ఈ సర్కారు జాగా కబ్జా అయిన తీరుపై స్థానికంగా ఆసక్తికర చర్చ జరుగుతుంది. ఈ ప్రభుత్వ భూమిలో పదేళ్ల క్రితం కబ్జాల పర్వం మొదలైంది. అన్యాక్రాంతమైన కొంత స్థలంలో అక్రమ కట్టడాలు మొదలైన విషయం తెలియగానే అప్పట్లో హనుమకొండ మండల రెవెన్యూ అధికారులు వడ్డేపల్లి వద్దకు చేరుకున్నారు. అక్రమ కట్టడాలను అడ్డుకొని రెవెన్యూ రికార్డుల ప్రకారం ఇది ప్రభుత్వ స్థలమని ప్రకటించారు. అంతేకాదు ఇది ప్రభుత్వ స్థలమని ఈ జాగాలో బోర్డు కూడా ఏర్పాటు చేయించారు. వీరిలో అప్పటి హనుమకొండ మండల తహసిల్దారు జన్ను సంజీవ, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ రాజ్ కుమార్, వీఆర్వో కృష్ణ తదితరులు ఉన్నారు. ప్రభుత్వ భూమిగా రెవెన్యూ అధికారులు అధికారులు స్పష్టం చేసి బోర్డు పాటించిన ఇదే జాగాలో జాగాలో కొన్నేళ్ల తర్వాత కబ్జా పర్వం ఊపందుకుంది. ఇది ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ రెవెన్యూ అధికారులు బోర్డు ఏర్పాటుచేయించిన స్థలంలోనే రెవెన్యూ రికార్డుల్లో మొదట ఒకవైపున ఓ రహదారి, ఆ తర్వాత మరోవైపున ఇంకో రహదారి వెలిసింది. భూ ఆక్రమణ అడ్డూ అదుపూ లేకుండా ఇక్కడ కొనసాగింది.

### - తర్వాత ప్రేక్షక పాత్ర

పదేళ్ల క్రితం కబ్జాపర్వం ఆరంభమైన సమయంలో అభ్యంతరం తెలిపిన రెవెన్యూ అధికారుల్లో ఒకరైన రాజ్ కుమార్ ఏడాదిన్నర క్రితం వరకు హనుమకొండ మండల తాసిల్దారుగా పనిచేశారు. ఆయనతోపాటు వడ్డేపల్లి వద్ద ఇది ప్రభుత్వ స్థలమని బోర్డు ఏర్పాటు చేయించిన వారిలో ఒకరైన కృష్ణ ప్రస్తుతం ఇదే జిల్లాలోని పొరుగు మండలంలో పనిచేస్తున్నారు. ఆయన విషయం పక్కన పెడితే హనుమకొండ తహసిల్దారుగా రాజ్ కుమార్ పనిచేసిన సమయంలోనే వడ్డేపల్లి వద్ద గల బతుకమ్మ బండ ప్రభుత్వ స్థలం ఆక్రమణదారుల పరం అవుతుందనే ఫిర్యాదులు వచ్చాయి. ఈ క్రమంలో గతంలో అధికారులు ఇది ప్రభుత్వానిదని పేర్కొన్న భూమిలో కట్టడాలు, రహదారుల నిర్మాణం జరిగినట్లు తెలిసింది. అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగిపోయినట్లు కూడా ఆరోపణలు వచ్చాయి. అయినా తాసిల్దార్‌గా ఉన్న రాజ్ కుమార్ ఇక్కడ చర్యలేమి తీసుకోపోవడంపై సర్వత్రా చర్చ జరిగింది. ఈ భూమి ఆక్రమణదారుల పరం కావటంలో సర్వే ల్యాండ్ రికార్డ్స్ విభాగంలోని ఓ అధికారి కూడా కీలకపాత్ర వహించారని ప్రభుత్వ నిఘా విభాగాలకు ఫిర్యాదు అందినట్లు తెలిసింది. అధికారుల సాక్షిగా రూ.కోట్ల విలువైన ఈ భూమి కబ్జా, అక్రమ రిజిస్ట్రేషన్ లు జరిగాయనే ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వం విచారణ జరిపిస్తే వాస్తవం వెలుగులోకి రానుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



# కుమ్మక్కు !

- కీచకుడిని కాపాడుతున్న అధికారులు !
- మహిళా లెక్చరర్‌పై లైంగిక వేధింపుల ఘటన బయటకు రాకుండా జాగ్రత్తలు
- ఫిర్యాదు వెనక్కి తీసుసుకునేలా ఒత్తిళ్లు
- అధ్యాపకుడికి అనుకూలంగా ఆఫీసర్లు
- గతంలోనూ మహిళా ఉద్యోగిపై లైంగిక వేధింపులు
- కామాంధుడికి మెమో జారీచేసిన అధికారులు
- ప్రస్తుతం ఆరోపణలు అవాస్తమని ఖండన
- అనుమానాలు రేకెత్తిస్తున్న పరిణామాలు

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: హన్మకొండ జిల్లాలోని ప్రభుత్వ వృత్తి విద్యా జూనియర్ కళాశాలలో కీచక లెక్చరర్ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశమవుతోంది. తోటి మహిళా అధ్యాపకురాలిపై కొంతకాలంగా లైంగిక వేధింపులకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నప్పటికీ.. ఉన్నతాధికారులు ఈ విషయం బయటకు రాకుండా జాగ్రత్త పడుతున్నట్లు తెలుస్తోంది. అంతేగాక బాధితురాలి ఫిర్యాదును వెనక్కి తీసుకునేలా ఆమెపై ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం. లైంగిక వేధింపులకు పాల్పడుతున్నట్లు మహిళా అధ్యాపకురాళ్లు ఎవరూ తమకు ఫిర్యాదు చేయలేదని కళాశాల ప్రిన్సిపాల్ పేర్కొనడం అనుమానాలకు తావిస్తోంది. గతంలో అదే కళాశాలలో సబార్డినేటర్‌పై లైంగిక వేధింపులకు పాల్పడి ఉన్నతాధికారుల నుంచి మెమో అందుకొని.. కాలేజీకి మద్యం సేవించి దర్జాగా వస్తాడనే పేరున్న లెక్చరర్‌కు ఇక్కడి అధికారులు వత్తాసు పలుకుతుండటం గమనార్హం. ఓసారి వేటుపడినప్పటికీ అదే వంకర బుద్ధితో లైంగిక వేధింపులకు పాల్పడిన లెక్చరర్‌పై చర్యలు తీసుకోవాల్సిన అధికార గణమంతా ప్రబుద్ధుడికే అండగా నిలవడం విమర్శలకు తావిస్తోంది.

### గతంలో మెమో జారీచేశాం..

ప్రభుత్వ వృత్తి విద్య జూనియర్ కళాశాలలో మహిళా లెక్చరర్‌పై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు పత్రికల్లో వచ్చిన కథనాలను ప్రిన్సిపాల్ ఖండించారు. ఈమేరకు గురువారం పత్రికాప్రకటన విడుదలచేశారు. కళాశాలలో పనిచేస్తున్న మహిళా లెక్చరర్లందరినీ పిలిచి విచారించామని, ఇట్టి విషయమై తాము ఎవరికీ ఫిర్యాదుచేయలేదని వారు స్పష్టంచేశారన్నారు. కానీ గతంలో సబార్డినేటర్ ఆరోపణలపై బాధితురాలితోపాటు సదరు అధ్యాపకుడిని పిలిచి విచారించామన్నారు. ఆఫీస్ సబార్డినేటర్ ఇచ్చిన ఫిర్యాదును ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు. ఈ విషయంలో సదరు లెక్చరర్‌కు మెమో జారీచేశామని వెల్లడించారు. దీనిపై ఉన్నతాధికారులు శాఖాపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉన్నదని ప్రిన్సిపాల్ లేఖలో వెల్లడించారు. ఇదే విషయమై వివరణ కోసం హన్మకొండ జిల్లా ఇంటర్‌మీడియట్ అధికారిని ఫోన్‌లో వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన లిఫ్ట్ చేయలేదు.

## ఇద్దరు అధికారులపై సస్పెన్షన్ వేటు

అక్షరదర్బార్, జనగామ: విధి నిర్వహణలో అక్రమాలకు పాల్పడిన ఇద్దరు అధికారులపై జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష సస్పెన్షన్ వేటు వేశారు. జనగామ జిల్లాలోని వెంకిర్యాల గ్రామంలో 4 ఎకరాల భూమి కొనుగోలు చేసిన విషయంలో ఉన్నతాధికారులకు ఎటువంటి సమాచారం లేకుండా, ఎక్కువ ధరకు కొన్న సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు ఫిర్యాదు చేసిన దృష్ట్యా ప్రాధమిక విచారణ జరిపించారు. బాధ్యులైన జనగామ అదనపు డీఆర్డీవో (సెర్ప్) బోనగిరి శ్రీనివాస్, జనగామ డీపీఎం (ఐబీ, బీఎల్) దాసరి సమ్మక్కను బుధవారం సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఉత్తర్వులు జారీ చేశారు.

## కేయూపై ప్రత్యేక దృష్టి: ఎమ్మెల్యే నాయిని

అక్షరదర్బార్, కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సమకాలీన భారతదేశంలో సామాజిక సంస్థల ద్వారా ప్రపంచీకరణ, అభివృద్ధి మరియు సామాజిక పరివర్తనపై కాకతీయ యూనివర్సిటీ లో సామాజిక విభాగ ఆధ్వర్యంలో సెనేట్ హాల్‌లో నిర్వహించిన సెమినార్‌కి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరై ప్రసంగించారు. ఎంతో ఘన చరిత్ర కలిగిన కాకతీయ యూనివర్సిటీలో సెమినార్‌కు హాజరై ప్రసంగించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేయూపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. గతంలో కంటే అన్ని రంగాల్లో యూనివర్సిటీ అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సమాకాలిన ప్రపంచంలో మారుతున్న నవీన కాలానికి అనుగుణంగా పరివర్తన ఉండాలని కోరారు.

# ఎస్టేట్ వర్సెస్ సర్వే విభాగాలు



- అన్యాక్రాంతమైన రూ. కోట్ల విలువైన సింగరేణి భూమి
- అవినీతిమయమైన ఎస్టేట్ విభాగం
- ముక్కు సూటిగా వ్యవహరిస్తున్న సర్వే విభాగం
- సింగరేణి భూమి అన్యాక్రాంతంపై 'అక్షరదర్బార్' లో వరుస కథనాలు
- సర్వే నిర్వహిస్తున్న సింగరేణి ఎస్టేట్, సర్వే విభాగాలు
- ఆక్రమించిన నిర్మాణ స్థలంతో పాటు మరికొంత భూమిని వదిలేద్దామని ఎస్టేట్ అధికారుల వాదన
- అన్యాక్రాంతమైన సింగరేణి భూమి ఎంత అనే విషయం నిగ్గు తేల్చి స్వాధీనపరచుకోవాలి
- ఏరియా సర్వే ఉన్నతాధికారి హుకుం

అక్షరదర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి భూపాలపల్లి ఏరియాలో విలువైన సింగరేణి భూమి అన్యాక్రాంతమైన విషయమై 'అక్షరదర్బార్' దినపత్రికలో గత నాలుగు రోజులుగా వరుస కథనాలు రావడంతో సింగరేణి అధికారుల్లో కదలిక మొదలైంది. ఇందులో భాగంగా గత రెండు రోజులు భూపాలపల్లి ఏరియా సింగరేణి ఎస్టేట్, సర్వే విభాగాల అధికారులు సర్వే నిర్వహిస్తున్నారు.

### - ఎస్టేట్ వర్సెస్ సర్వే విభాగాలు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడలి అయిన అంబేద్కర్ సెంటర్ నుండి సుభాష్ కాలనీ మీదుగా కేటీకే ఓసిపి-2 వ గని జంక్షన్ వరకు బొగ్గు రవాణా నిమిత్తం రెండు దశాబ్దాల క్రితం సింగరేణి సంస్థ రోడ్డు నిర్మించింది. ఈ రోడ్డుకు ఇరువైపులా పెద్ద ఎత్తున సింగరేణి సంస్థకు చెందిన ఖాళీ స్థలము ఉండేది. ఈ స్థలము ఆనుకొని ఉన్న పట్టాదారులు కొందరు సింగరేణి భూమిని పెద్ద ఎత్తున అన్యాక్రాంతం చేసి కొంత భాగము పక్కా భవన నిర్మాణాలు చేపట్టి అద్దెకిస్తున్న విషయమై 'అక్షరదర్బార్' వెలుగులోకి తెచ్చి దీనిపై వరుస కథనాలు వస్తున్న విషయం విధితమే.దీంతో సింగరేణి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు భూపాలపల్లి ఏరియా ఎస్టేట్, సర్వే విభాగాల అధికారులు సిబ్బంది సర్వేకు ఉపక్రమించాయి. ఎస్టేట్ విభాగంలోని కొందరు అధికారులు, సిబ్బంది సింగరేణి భూమిని ఆక్రమించుకొని కట్టుకున్న భవన నిర్మాణాల స్థలంతో పాటు మరికొంత స్థలము వదిలేద్దామని వాదిస్తున్నట్లు సమాచారం .లేదు లేదు సింగరేణి రోడ్డుకు ఇరువైపులా సింగరేణి సంస్థకు చెందిన భూమి ఎంత ఉంది. ఆ భూమిలో ఎంత మేరకు భూ ఆక్రమిత దారులు కబ్జా చేసి భవనాలను నిర్మించుకున్నారు. ఇలా ఎన్ని భవన నిర్మాణాలు ఉన్నాయి తదితర పూర్తిస్థాయి వివరాలు సమగ్రంగా తన ముందు ఉంచాలని భూపాల పల్లి ఏరియా సర్వే విభాగం ఉన్నతాధికారి స్పష్టం చేసినట్లు సమాచారం.

### సర్వేలో విస్తూపోయే అంశాలు

మంగళవారం బుధవారం రెండు రోజుల పాటు నిర్వహించిన సర్వేలో విస్తూ కొలిపే అంశాలు వెలుగు చూస్తున్నట్లు సమాచారం రెండు ఫీట్లు మూడు ఫీట్లు ఆక్రమించుకోలేదు చాలామంది భూ ఆక్రమణదారులు 10 నుండి 20 ఫీట్ల వరకు సింగరేణి భూమిని కబ్జా చేసినట్లు కనుగొన్నారు. ఇదే కాకుండా కొందరు అప్పట్లో సర్వే చేసిన సమయంలో అప్పటి సిబ్బందిని మేనేజ్ చేసుకుని రెండు మూడు గజాలు జరిపి సింగరేణి హద్దురాళ్ళు వేయించినట్లు సమాచారం మరికొందరైతే సింగరేణి సంస్థ పాతిన హద్దు రాళ్లను ఏమాత్రం అనుమానం రాకుండా జాగ్రత్తగా తవ్వి తీసి నాలుగైదు గజాలు జరిపి అదే హద్దు రాళ్లను భూ ఆక్రమిత దారులు పాతినట్లు సర్వేలో వెలుగు చూసినట్లు సమాచారం సింగరేణి సంస్థ పాతి ఉంచిన హద్దురాళ్ళు ఏమాత్రం కదిలించిన కదలవు అదే భూ అక్రమణ దారులు జరిపి వేసిన సింగరేణి సంస్థకు చెందిన హద్దురాళ్లు కదిలిస్తే కదులుతున్నట్లు సర్వేలో వెలుగు చూస్తున్నట్లు సమాచారం. ఇలా ప్రధానంగా సింగరేణి ఎస్టేట్ విభాగంలోని కొందరు అధికారులను, సిబ్బందిని, అప్పట్లో సుదీర్ఘ కాలం పాటు ఎస్టేట్ వ్యవహారాలు చూసిన ఓ ఎస్ అండ్ పిసిని మంచిగా చేసుకొని పలువురు పెద్ద ఎత్తున సింగరేణి భూమి ఆక్రమణకు పాల్పడినట్టు తెలుస్తుంది.

### నిశితంగా పరిశీలిస్తున్న సింగరేణి సిఎండి, డైరెక్టర్లు కొత్తగా వచ్చిన జీఎం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో విలువైన సింగరేణి భూమి అన్యకాంతమైన విషయమై ఎస్టేట్, సర్వే విభాగాల తీరును సింగరేణి సిఎండి ఎన్ బలరాం, డైరెక్టర్ పా, భూపాలపల్లి ఏరియాకు ఇటీవల నూతనంగా వచ్చిన జిఎం రాజేశ్వర్ రెడ్డి నిశితంగా పరిశీలిస్తున్నట్లు సమాచారం

### మరో రెండు మూడు రోజుల్లో సర్వే పూర్తయ్యే అవకాశం

సింగరేణి భూములు అన్యాక్రాంతమైన విషయమై మంగళ, బుధవారాల్లో రెండు రోజులపాటు కొనసాగిన సర్వే భూపాలపల్లి జీఎంతో పాటు ఆయా విభాగాల అధికారులు ఉప్పల్ కు వెళ్లడం వల్ల గురువారం సర్వే నిర్వహించలేకపోయారు. ఈ సర్వే పూర్తి చేసి ఎస్టేట్ తోపాటుసర్వే విభాగాల అధికారులు జిఎంకు తదనంతరము సింగరేణి డైరెక్టర్లకు నివేదించనున్నట్లు సమాచారం

### నివేదిక ఇచ్చేవరకు వేచి చూడాల్సిందే

సింగరేణి భూములకు సంబంధించిన వ్యవహారాలను చూసే ఎస్టేట్, సర్వే విభాగాలు సింగరేణి డైరెక్టర్లకు జీఎంకు నివేదిక ఇచ్చేంతవరకు వేచి చూడాల్సిందే ఈ రెండు డిపార్ట్మెంట్ల అధికారులు సర్వేలో నీగ్గు తేలిన సింగరేణి భూ ఆక్రమణ అంశాలను ఉన్నది ఉన్నట్లుగా ఇస్తారా లేదా ఏదైనా మార్పు చేసి ఇస్తారా అన్న విషయమై వేచి చూడాల్సిందే

### సీరియస్ గా తీసుకున్న అధికారులు

భూపాలపల్లిలో సింగరేణి భూ ఆక్రమణ విషయమై సింగరేణి ఉన్నతాధికారులు సీరియస్ గానే పరిగణిస్తున్నట్లు సమాచారం.

## పెండింగ్ కార్మిక సమస్యలను పరిష్కరించాలి

### ఐఎన్టీయూసీ కేంద్ర ప్రధాన కార్యదర్శి పసునూటి రాజేందర్



అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : పెండింగ్ లో ఉన్న సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం హైదరాబాద్ ""సింగరేణి భవన్ లో సింగరేణి సిఎండీ బలరాం ను ఐ ఎన్ టి యు సి జనరల్ సెక్రెటరీ, రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతన కమిటీ చైర్మన్ జనక్ ప్రసాద్ కలిసి మెమోరండం అందించి కోరడం జరిగిందని ఐఎన్టీయూసీ కేంద్ర ప్రధాన కార్యదర్శి పసునూటి రాజేందర్ తెలిపారు. సింగరేణిలో చాలా కాలంగా పెడింగ్ లో ఉన్న పలు సమస్యలు వెంటనే పరిష్కరించాలని అందులో ప్రధానంగా ఈ క్రింది వాటిని పరిష్కరించాలని కోరడం జరిగిందన్నారు. ప్రమోషన్స్ సర్వే డిపార్ట్మెంట్ స్టాఫ్, కెమిస్ట్రీ (క్వాలిటీ డిపార్ట్మెంట్ ),ఫారెస్ట్ పారామెడికల్ స్టాఫ్, POA s (ప్రాజెక్ట్ ఆఫీస్ అసిసెస్టెంట్ ), ఫిట్టర్ అండ్ ఎలక్ట్రీషియన్ (వర్క్ షాప్) , క్లర్క్ లు ఇతరత్రా ప్రమోషన్స్ ఇవ్వాలని అదేవిధంగా స్పెషల్ రిక్రూట్మెంట్ E,P.ఆపరేటర్ గ్రేడ్ డీ-నుండి సి , సి నుండి బి , బి నుండి ఏ కు వెంటనే ప్రమోషన్ ఇవ్వాలని, మిషన్ మైనింగ్ లో ఓసీపీ లో పనిచేస్తున్న ఫిట్టర్ లకు ఎలక్ట్రీషియన్లకు హెల్పర్ లను ఇవ్వాలిని విజిలెన్స్ కేసుల పేరిట కార్మికులను వేధించడం మానుకోవాలనీ,పెండింగ్ లో ఉన్న డిపెండెంట్ కేసులను త్వరగా పూర్తి చేసి ఉద్యోగాలు వెంటనే ఇవ్వాలని, కార్పొరేట్ మెడికల్ బోర్డు లో అన్ ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్ , టెక్నిషియన్స్ అదేవిధంగా ఈపి ఆపరేటర్లకు సర్ఫేస్ లో సూటబుల్ జాబ్ ఇవ్వాలని వారికి వేజ్ ప్రొటెక్షన్ కల్పించాలని సేమ్ గ్రేడ్ ఇవ్వాలని, డిస్మెస్ అయిన జేఎంఈటీ అదేవిధంగా ఇతర కేటగిరీల వారికి ఒక్కసారి ఉద్యోగ అవకాశం కల్పించాలని, సింగరేణి వ్యాప్తంగా అన్ని భూగర్భ ఓసీపీ లలో కొత్త ఇన్సెంటివ్ స్కీం అమలు చేయాలని, ప్లే డే లు , పి హెచ్ డి ల సర్క్యులర్ రద్దు చేయాలనీ కోరినట్లు తెలిపారు. 2 వేల ర్యాంక్ లోపు వచ్చిన కార్మిక పిల్లలు 57 మందికి స్కాలర్ షిప్ ఇవ్వాలని వారికి ఇచ్చే స్కాలర్ షిప్ రూ.50వేలు ఇవ్వాలని రామగుండం లోని మెడికల్ కాలేజ్ లో 25 శాతం ఎంబిబిఎస్ సీట్లు సింగరేణి కార్మికుల పిల్లలకి ఇవ్వాలని సింగరేణి సంస్థ ద్వారా నడిచే క్యాంటీన్ లు ప్రైవేట్ వారికి ఇవ్వడం వలన నాణ్యమైన ఆహార పదార్థాలు అందడం లేదని అందువలన సింగరేణి సంస్థనే క్యాంటీన్లను నడిపించాలని ప్రతి కార్మికునికి ప్రతి రోజు 25 రూపాయల అల్పాహారం అలవెన్స్ కట్టించాలని, నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేయాలని తదితర డిమాండ్స్ తో కూడిన మెమోరండాన్ని మా యూనియన్ జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద్ సింగరేణి సిఎండి బలరాంకు అందించి వెంటనే పరిష్కరించాలని కోరినట్లు రాజేందర్ తెలిపారు.

# ఏసీబీకి చిక్కిన పీఆర్ ఏఈ

- బిల్లు ఫైల్ క్లియరెన్స్ కోసం లంచం డిమాండ్
- రూ. 5 వేలు పుచ్చుకుంటూ అడ్డంగా బుక్కైన కార్తీక్
- వరంగల్ జిల్లా పరిషత్ కార్యాలయంలో కలకలం



అక్షరదర్బార్, వరంగల్: వరంగల్ జిల్లాలో లంచం పుచ్చుకుంటూ ఓ పంచాయతీరాజ్ ఇంజినీర్ అడ్డంగా బుక్కయ్యాడు. వరంగల్ జిల్లా పరిషత్ కార్యాలయంలో పనిచేసే ఏఈ కార్తీక్ రూ. 5 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. కాంట్రాక్ బిల్లుల ఫైల్ క్లియరెన్స్ కోసం ఏఈ కార్తీక్ వర్ధన్నపేట మండలం కడారిగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సతీష్‌ను లంచం డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించగా.. గురువారం వలపన్ని పట్టుకున్నారు. హన్మకొండలోని హరిత కాకతీయ హోటల్‌లో లంచం తీసుకుంటూ ఏఈ కార్తీక్ రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోయాడు. అనంతరం హన్మకొండలోని వరంగల్ జిల్లా పరిషత్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు విచారణ చేపట్టారు. వరంగల్ జెడ్పీ కార్యాలయంలో ఏసీబీ రైడ్స్ ఘటన జిల్లాలో చర్చనీయాంశమైంది.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

# దొంతి వ్యూహమేంటి?

- పీసీసీ ఛీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్.. ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేతో ఎమ్మెల్యే మాధవరెడ్డి భేటీ..
- జిల్లాలో సీఎం రేవంత్ సభ, పర్యటనలకు వరుసగా డుమ్మా..
- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి సమావేశానికీ గైర్హాజర్
- హాట్ టాపిక్‌గా మారుతున్న కాంగ్రెస్ సీనియర్ నేత తీరు
- ప్రతిపక్షాలకు అస్త్రంగా మారుతున్న ఎమ్మెల్యే వైఖరి



అక్షరదర్బార్, వరంగల్: కాంగ్రెస్ సీనియర్ నేత, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వ్యూహం అంతుచిక్కడంలేదు. ఈనెల 19న హన్మకొండలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన – ప్రజా విజయోత్స సభకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తోపాటు పలువురు మంత్రులు, ఎంపీలతోపాటు ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అంతా హాజరయ్యారు. ఈ సభకు ఎమ్మెల్యే దొంతి డుమ్మా కొట్టడం రాష్ట్ర రాజకీయాల్లో సర్వత్రా చర్చనీయాంశమైంది. అంతకుముందు ప్రజా విజయోత్స సభను జయప్రదం చేసేందుకు పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ ముఖ్య నేతలతో హన్మకొండలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయగా.. జిల్లాలోని ప్రజాప్రతినిధులంతా హాజరయ్యారు. ఈ సమావేశానికి కూడా మాధవరెడ్డి హాజరుకాలేదు. అంతేగాక.. గతంలోనూ రెండుసార్లు సీఎం రేవంత్ రెడ్డి వరంగల్‌కు వచ్చినా ఆయన వెళ్లలేదు.. సీఎంను కలవలేదు. ఈక్రమంలోనే తాజాగా హైదరాబాద్‌లో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసిన మాధవరెడ్డి నిన్న ఢిల్లీలో ఏఐసీసీ ఛీఫ్ మల్లిఖార్జున ఖర్గేతో భేటీకావడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జాతీయ అధ్యక్షులను వరుసగా కలుసుకోవడం యాదృచికమా..? లేక దీని వెనక మరేదైనా కారణం ఉన్నదా..? అన్న చర్చ పార్టీ వర్గాల్లో జోరందుకుంది.

**ఆంతర్య మేంటి..?**

సీఎం, పీసీసీ అధ్యక్షుడి సభలు, సమావేశాలకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దూరంగా ఉంటుండటంతో ప్రతిపక్షాలకు ఈ అంశం అస్త్రంగా మారుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒంటెద్దు పోకడల వల్లే సీనియర్ నాయకుడు అయిన దొంతి మాధవరెడ్డి దూరంగా ఉంటున్నారని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తున్నది. మరోవైపు దొంతి మాధవరెడ్డికి కాంగ్రెస్ పార్టీలో సముచిత గౌరవం దక్కలేదని ఆయన సన్నిహితులు మదనపడుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రిపై అలకబూని జిల్లాలో నిర్వహించే ప్రభుత్వ, పార్టీ సమావేశాలకు దూరంగా ఉంటున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈక్రమంలోనే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్‌ను సోమవారం హైదరాబాద్‌లో దొంతి మాధవరెడ్డి కలిశారు. జిల్లాలోని తాజా రాజకీయ పరిణామాలను వివరించినట్లు సమాచారం. అదే విధంగా తాజాగా బుధవారం న్యూఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతోనూ దొంతి మాధవరెడ్డి భేటీకావడం విశేషం. అయితే.. పార్టీ ఆదేశాల మేరకే దొంతి నేతలను కలిశారా..? లేక మర్యాదపూర్వకంగానే భేటీ అయ్యారా..? అన్నది సర్వత్ర చర్చనీయాంశం అవుతోంది. జిల్లాకు వచ్చిన నేతలను కలవకుండా హైదరాబాద్, ఢిల్లీ వెళ్లి అగ్రనేతలను కలవడం వెనుక ఆంతర్యమేంటన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.



# అజీజ్ ఖాన్ కు సోద శుభాకాంక్షలు

అక్షర దర్బార్, పరకాల : హనుమకొండ జిల్లా గ్రంథాలయం సంస్థ నూతన చైర్మన్ నియమితులైన మొహమ్మద్ అజీజ్ ఖాన్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ నల్లెల జ్యోతి అనిల్ కుమార్, పసుల లావణ్య రమేష్, మార్క ఉమా రఘుపతి గౌడ్, ఏకు రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈర్ల చిన్ని, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవిందు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులను పరిష్కరించాలి

**భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే**



మాట్లాడుతున్న ఎస్పీ కిరణ్ ఖరే

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో పోలీసు అధికారులకు ఎస్పీ దిశా నిర్దేశం చేశారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ, తీవ్రమైన నేరాలకు సంబంధించిన కేసుల విచారణను త్వరగా పూర్తిచేసి చార్జ్‌షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతీ కేసుకు సంబంధించి ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, లక్ష్యం నిర్దేశించుకుని విధులు నిర్వహించాలన్నారు. దొంగతనాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని, చోరీ కేసుల్లో అన్ని కోణాల్లో విచారణ చేసి నిందితులను గుర్తించి, సొత్తును రాబట్టాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. డయల్ 100 కాల్స్‌కు వెంటనే స్పందించాలన్నారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిషేధిత గంజాయి, డ్రగ్స్, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పి బోనాల కిషన్, భూపాలపల్లి, కాటారం డీఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, జిల్లా పరిధిలోని సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# విధులకు హాజరుకాని కార్మికులకు కౌన్సెలింగ్

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : విధులకు తరచూ గైర్హాజర్ అవుతున్న కార్మికుల ఇంటికి వెళ్లి గురువారము కేటీకే 1 వ గని వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాస్, గుర్తింపు యూనియన్ ఫిట్ సెక్రటరీ ఆత్మకూరి సదయ్య, ఐ ఎన్ టి సి నాయకులు సమ్మయ్య కౌన్సిలింగ్ నిర్వహించారు.



# రేపు దీక్షాదివస్

- ఉద్యమస్ఫూర్తిని రగిలించేలా బీఆర్ఎస్ ఏర్పాట్లు
- ఇప్పటికే జిల్లాలకు ఇన్‌చార్జిల నియామకం
- నేటితో ముగిసిన సన్నాహక సమావేశాలు..
- అన్ని జిల్లా కేంద్రాల్లో అట్టహాసంగా కార్యక్రమాల నిర్వహణ
- హన్మకొండలో గులాబీదళం కవాతు
- అమరవీరులకు.. ఉద్యమ నాయకులకు నివాళులు
- ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఎమ్మెల్సీ వాణీదేవి

అక్షరదర్బార్, హన్మకొండ: మలిదశ ఉద్యమాన్ని మలుపుతిప్పిన రోజు.. నాటి ఉద్యమనేత కేసీఆర్ ప్రాణత్యాగానికి తెగించిన రోజు 2009 నవంబర్ 29.. ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను ప్రజ్వలింపజేసి, తెలంగాణ సాధనకు అంకురార్పణ చేసి, చరిత్రలో అజరామరంగా నిలిచిన ఈ రోజును బీఆర్ఎస్ ప్రతియేటా దీక్షా దివస్‌గా పాటిస్తున్నది. రేపటితో దీక్షా దివస్‌కు పదిహేనేండ్లు పూర్తవుతుండగా నాటి ఉద్యమస్ఫూర్తిని ప్రజల్లో మళ్లీ రగిలించేలా దీక్షా దివస్‌ను అన్ని జిల్లాకేంద్రాల్లో ఘనంగా నిర్వహించేందుకు బీఆర్ఎస్ సిద్ధమైంది. అధికారం కోల్పోయిన తర్వాత తొలిసారి నిర్వహిస్తున్న వేడుకలను పార్టీ ప్రతిష్టాత్మకంగా భావిస్తోంది. వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ 33 జిల్లాలకు దీక్షాదివస్ ఇన్‌చార్జిలను నియమించగా.. మూడు రోజులపాటు అన్ని జిల్లా కేంద్రాల్లో చేపట్టిన సన్నాహక సమావేశాలు నేటితో ముగిశాయి. ఈక్రమంలోనే రేపటి దీక్షాదివస్‌ను అట్టహాసంగా జరిపేందుకు గులాబీ దళం సిద్ధమైంది. ప్రతి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో దీక్షా దీవస్ చేపట్టనున్నారు. వరంగల్ జిల్లాలో పార్టీ కార్యాలయం లేకపోవడంతో నగరంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇన్‌చార్జిల నేతృత్వంలో ఈ కార్యక్రమాలు కొనసాగనున్నాయి.

**ముగిసిన సన్నాహక సమావేశాలు**

నాటి ఉద్యమన్ని గుర్తు చేసుకుంటూ, తెలంగాణ సమాజాన్ని ఐక్యం చేసిన సందర్భాన్ని స్మరించుకుంటూ, ఆ ఉద్యమ స్పూర్తిని ప్రజల్లో మళ్లీ రగిలించేలా దీక్షా దివస్‌ను చేపడుతామని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పటికే స్పష్టంచేశారు. అలాగే, అన్ని జిల్లాకేంద్రాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. దీక్షాదివస్ విజయవంతం కోసం ఈనెల 26న అన్ని జిల్లాల్లో బీఆర్ఎస్ సన్నాహక సమావేశాలు, 27, 28 తేదీల్లో ఏర్పాట్లకు కసరత్తు పూర్తిచేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అన్ని జిల్లాకేంద్రాల్లో ఇన్‌చార్జిలు పార్టీ కార్యాలయాల్లో సన్నాహక సమావేశాలు నిర్వహించారు. కాగా, వరంగల్ జిల్లా పార్టీ ఆఫీస్ లేకపోవడంతో నగరంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు లేకపోవడంతో దీక్షాదివస్ ఇన్‌చార్జి ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. రేపటి కార్యక్రమాలు కూడా అక్కడే నిర్వహించనున్నారు. కేటీఆర్ పిలుపునందుకొని రేపు దీక్షాదివస్‌ను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు కసరత్తు చేస్తున్నాయి.

**హన్మకొండలో భారీ ర్యాలీ..**

తెలంగాణ వచ్చుడో... కేసీఆర్ సచ్చుడో అన్న నినాదంతో తన ప్రాణాలనుసైతం లెక్కచేయకుండా ఉద్యమ నాయకుడు కేసీఆర్ తెలంగాణ సాధనే లక్ష్యంగా నవంబర్ 29, 2009న ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు దీక్షాదివస్‌ను రేపు ఘనంగా నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఛీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 10:30 నిమిషాలకు బాలసముద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయం నుంచి అదాలత్ లోని అమరవీరుల స్థూపం వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. అదాలత్‌లోని అమరవీరులకు, నక్కలగుట్టలోని కాళోజీ విగ్రహానికి, బాలసముద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి నివాళులర్పించనున్నారు. మధ్యాహ్నం పార్టీ కార్యాలయంలో సాంస్కృతిక, ఫొటో ఎగ్జిబిషన్, వక్తల ఉపన్యాసాలు ఉంటాయి. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, కెప్టెన్ లక్ష్మీ కాంతరావు హాజరుకానున్నారు. అతిథులుగా శాసనమండలి సభ్యులు, మాజీ శాసనసభ్యులు, మాజీ చైర్మన్లు హాజరుకానున్నారని వినయ్‌భాస్కర్ తెలిపారు.

## మాదకద్రవ్యాలను నిర్మూలించాలి

అక్షర దర్బార్ మల్హార్ : మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయ దేవి, కొయ్యూరు ఏఎస్ఐ హరి కేశవరావు, తాజా మాజీ ఎంపీపీ చింతలపల్లి మల్హల్ రావు హాజరై మాట్లాడారు. మాదకద్రవ్యాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని, చెడు అలవాట్లకు విద్యార్థులు దూరంగా ఉండాలని, సూచించారు. అనంతరం విద్యార్థుల చేత మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ముఖ్య అతిథులు

## ఉప్పల్ కోల్ యార్డును పరిశీలించిన జీఎం

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి ఉప్పల్ రైల్వే సైడింగ్ ను అదేవిధంగా కోల్ యార్డు లీజు భూమిని గురువారం భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి పరిశీలించారు. బొగ్గు రవాణా జరుగుతున్న తీరును సంబంధిత అధికారులను జిఎం అడిగి తెలుసుకున్నారు జిఎం వెంట పలు విభాగాల అధికారులు ఉన్నారు



## దీక్షా దివస్ కు తరలిరండి

### బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నాగుర్ల వెంకటేశ్వర్లు



అక్షర దర్బార్, పరకాల : తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడినటువంటి ప్రతి ఒక్కరూ దీక్షా దివాస్ లో భాగస్వాములు కావాలని బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన విద్యార్థులు, ఉద్యమకారులు,ప్రజా సంఘాల నాయకులు, కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, లాయర్లు, వైద్యులు, వివిధ సంఘాల వారు భాగస్వాములు కావాలని ఉద్యమకారుడు నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు. భవిష్యత్ తరాలకు కేసీఆర్ చరిత్రను,తెలంగాణ ఉద్యమ ఘట్టాలను తెలిపేందుకు దీక్ష దివాసులో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.



## టెన్త్ విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ

అక్షర దర్బార్, మహబూబాబాద్ : మహబూబాబాద్ మండలం లోని మాధవపురం ఉన్నత పాఠశాలలో పదో తరగతి వార్షిక పరీక్షల దృష్ట్యా ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న విద్యార్థులకు అల్పాహారం కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి 10/10 జీపీఏ సాధించి పాఠశాల, తల్లిదండ్రులు, గ్రామస్తులకు పేరు ప్రఖ్యాతులు సాధించిపెట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం స్నేహలత, సుజాత, నాగయ్య, రమాదేవి, పరమాత్మ చారి, బాబురెడ్డి, సౌభాగ్య హైమావతి, మమత, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

అక్షర దర్బార్, మహాదేవపూర్ : మండల కేంద్రంలో ఏబీవీపీ నాయకులురాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఏవిపి నగర కార్యదర్శి పేట సాయి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్లక్ష్యంగా మారిందని, ప్రభుత్వం ఏర్పడ్డాక 51 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ వివిధ కారణాలవల్ల బలి అయ్యారని కనీసం ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడం గురుకుల విద్యా వ్యవస్థను పూర్తిగా నాశనం చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం నుండి చర్యలు తీసుకోకపోతే మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏవీబీ నాయకులు రఘు, సాయి, వరుణ్, విష్ణు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మృతికి ప్రభుత్వానిదే బాధ్యత

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన



నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

అక్షర దర్బార్, పరకాల : తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకు ప్రభుత్వ విద్యా రంగం మరియు సంక్షేమ హాస్టలలో పరిస్థితి అగమ్యగోచరంగా నడుస్తుంది. రోజుకో ఫుడ్ పాయిజన్, పూటకో సమస్యతో విద్యారంగం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉంటూ పడుతుందని ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు ప్రశాంత్ విమర్శించారు. గత కొద్ది రోజులుగా గురుకుల హాస్టలలో ఫుడ్ పాయిజన్ కారణంగా విద్యార్థులు తీవ్రత అనారోగ్యానికి గురవుతూన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫుడ్ పాయిజన్ వాంకిడిలో విద్యార్థిని 20 రోజులుగా నిమ్స్ లో పోరాడి రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని వెంటనే వారి కుటుంబానికి 50 లక్షల ఎక్స్ గ్రేషియా తో పాటు ఒకరికి ప్రభుత్వ ఉద్యోగాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ హేమంత్, పట్టణ కార్యదర్శి కోగిల సాయి తేజ, వరుణ్, విష్ణువర్ధన్, కళ్యాణ్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ లో డీఎస్పీ తనిఖీ

అక్షర దర్బార్,కేసముద్రం : కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ను గురువారం మహబూబాబాద్ డిఎస్పి తిరుపతిరావు,మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డితో కలిసి సందర్శించారు. వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్ కు గణనీయంగా వస్తున్నందున మార్కెట్ నిర్వహణ సజావుగా సాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.మార్కెట్లో శాంతిభద్రతల నిర్వహణ పట్ల స్థానిక పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ ప్రత్యేకశ్రేణి కార్యదర్శి అమర లింగేశ్వరరావు,సిఐ సర్వయ్య,ఎస్సై మురళీధర్ రాజ్,మార్కెట్ డైరెక్టర్ చిదురాల వసంతరావు,ధనసేరి సొసైటీ వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మార్కెట్ ను పరిశీలిస్తున్న డీఎస్పీ తిరుపతిరావు

## బాధిత కుటుంబానికి బీమా చెక్కు అందజేత

అక్షర దర్బార్, మహాదేవపూర్ : మండల కేంద్రానికి చెందిన జోడు గట్టయ్య కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా అతడి కుటుంబానికి 200000 రూపాయల బీమా చెక్కును యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ ప్రసాద్ మృతుడి భార్య సమ్మక్కకు అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన కింద మృతుని కుటుంబానికి లబ్ధి చేకూరిందని ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ రాహుల్, బ్యాంకింగ్ కరస్పాండెంట్ చీర్ల తిరుపతిరెడ్డి తో పాటు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.





పశు గణన చేపడుతున్న పశుసంవర్ధక శాఖ అధికారి కుమారస్వామి

## పశుగణన పటిష్టంగా చేపట్టాలి

### జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కుమారస్వామి

అక్షర దర్బార్, మహాదేవపూర్ : జిల్లాలో చేపడుతున్న పశుగణన సర్వేను పటిష్టంగా చేపట్టాలని పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి కుమారస్వామి అన్నారు. గురువారం మండలంలోని సూరారం, అన్నారం గ్రామాలలో చేపడుతున్న పశు గణన సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పశుగణన సర్వేతో పశు సంపద డేటా తయారు. ప్రతి ఒక్కరూ తమ తమ పశువుల వివరాలు నమోదు చేయించుకోవాలని ప్రతి ఒక్క రైతు తప్పకుండా నమోదు చేయించాలని అన్నారు. కిసాన్ కార్డుల ఉపయోగంపై అడిగి తెలుసుకున్నారు. పశుగణన సర్వేతో పక్కాగా ప్రభుత్వం నుంచి వచ్చే దాన మరియు వ్యాక్సిన్లు సబ్సిడీలు పక్కాగా అందుతాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ పశువైద్యాధికారి డాక్టర్ రాజబాబు, సిబ్బంది హరి నాయక్, కళ్యాణ్, నాగభూషణం, లక్ష్మన్ లు పాల్గొన్నారు.